తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల
కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
27 జూలై 2026
పేజీలు : 8

# కలెక్టరేట్‌లో సౌకర్యాల కొరత.. ప్రజలకు అవస్థలు!

- ఏటీఎం లేదు.. జిరాక్స్ సెంటర్ లేదు.. పార్కింగ్‌కు షెడ్లు లేవు!
- భద్రతా తనిఖీలు కరువు.. పరిశుభ్రతపై నిర్లక్ష్యం
- అధికారుల దృష్టికి సమస్యలు.. పరిష్కారం కోసం ప్రజల ఎదురుచూపులు



**ఏటీఎం లేక ఇబ్బందులు**




అత్యవసరంగా డబ్బులు అవసరమైనప్పుడు తీసుకోవడం కష్టంగా మారింది.

**జిరాక్స్ సెంటర్ లేదు**



పత్రాల జిరాక్స్ కోసం బయటకు వెళ్లాల్సిందే.

**పార్కింగ్‌కు షెడ్లు లేవు**



వాహనాలను ఎండలో ఎండకు, వానలో తడవాల్సిన పరిస్థితి.

**భద్రతా తనిఖీలు కరువు**



ఎవరు వస్తున్నారు.. ఎవరు వెళ్తున్నారు అనేది పట్టించుకునే వారు లేరు.

**పరిశుభ్రతపై నిర్లక్ష్యం**



చెత్తాచెదారం, వర్షనీటి నిల్వతో కార్యాలయం అపరిశుభ్రంగా మారుతోంది.

**సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సాకర్యాలు కల్పించాలి..!** - జిల్లా ప్రజలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 26 జనం సాక్షి:** నిజామాబాద్ జిల్లా కేంద్రానికి సుమారుగా మూడు కిలోమీటర్ల దూరంలో నూతనంగా ఏర్పాటు చేసిన సమీకృత జిల్లా కార్యాలయ సముదాయములు కలెక్టర్ కార్యాలయం వద్ద సౌకర్యాలు అంతంత మాత్రమేనని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇట్టి కార్యాలయాన్ని 2023 సంవత్సరంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రారంభోత్సవం చేశారు. ఇట్టి కార్యాలయ సముదాయం వద్ద మూడు హెలిపాడ్లు నిర్మాణం చేపట్టారు. విశాలమైన పార్కింగ్ ఉన్నప్పటికీ వాహనాల పార్కింగ్ వద్ద షెడ్‌లు నిర్మించక పోవడంతో వాహనాలు ఎండకు ఎండుతూ వానకు తడుస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**కార్యాలయంలో ఏటీఎం ఏర్పాటు:**
జిల్లా కేంద్రం నుండి కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు అత్యవసరమైన పరిస్థితులు ఏర్పడి డబ్బులు అవసరమైనప్పుడు తీసుకునేందుకు వీలుగా ఏటీఎంలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని బైలా లో ఉన్నప్పటికీ ఏటీఎం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని ఉద్యోగస్తులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కనీసం జిరాక్స్ సెంటర్ లేమి:**
కార్యాలయానికి పని నిమిత్తం వచ్చే బాధితులు, ఫిర్యాదు దారులు తమకు అవసరమైన కాగితాల జిరాక్స్ ప్రతులకు రోడ్డు దాటి వెళ్ళవలసిందేనని జిల్లా కార్యాలయం లో జిరాక్స్ వసతులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మిగతా 2లో

# వేములవాడకు మహర్దశ

- రాజన్న క్షేత్రానికి రూ.99.40 కోట్లు మంజూరు
- విప్ ఆది శ్రీనివాస్‌ను సత్కరించిన మున్సిపల్ చైర్మన్



**వేములవాడ, జులై 26 (జనం సాక్షి)**
దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం సమగ్ర అభివృద్ధి, విస్తరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం మరో రూ. 99.40 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు సంబంధిత శాఖ అధికారులు శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తాజా నిధుల మంజూరుతో ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం నిధులు రూ. 249.40 కోట్లకు చేరుకున్నాయి. ?రాజన్న ఆలయాభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేయడంపై వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు ఆధ్వర్యంలో వైస్ చైర్మన్, పాలకవర్గ కౌన్సిలర్లతో కలిసి స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించి వారు అభివృద్ధిపై చర్చించారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆలయాభివృద్ధికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రికి, మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. శృంగేరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారి సలహాలు, సూచనలతో పనులు ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ?అనంతరం వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, మన వేములవాడ పుణ్యక్షేత్రానికి మహర్దశ పట్టిందని ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతర కృషి, పట్టుదలతోనే రాజన్న ఆలయానికి రూ. 249.40 కోట్ల భారీ నిధులు వ ం జూ ర య్ న్యా య ం ని కొనియాడారు. వేములవాడ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి, నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సహా ఇతర మంత్రులకు మున్సిపాలిటీ తరపున, ప్రజల తరపున మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ?దేశంలోనే అత్యంత ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటిగా వెలుగొందుతున్న రాజన్న ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం దశలవారీగా నిధులు విడుదల చేస్తోందని చైర్మన్ పుల్కం రాజు పేర్కొన్నారు. గత 2023-24 బడ్జెట్‌లో రూ. 50 కోట్లు, 2024-25 బడ్జెట్‌లో రూ. 100 కోట్లు విడుదల చేయగా, ఇప్పుడు మరో రూ. 99.40 కోట్లు మంజూరు చేయడం ద్వారా ఆలయ విస్తరణ, మౌలిక వసతుల కల్పన పనులు యుద్ధప్రాతిపదికన సాగుతున్నాయని చెప్పారు. ఇప్పటికే 45 శాతం పనులు పూర్తయ్యాయని, త్వరలోనే భక్తులకు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చి వేములవాడ పట్టణం ఆధ్యాత్మికంగానే కాకుండా పర్యాటకంగానూ ఎంతగానో అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# మడేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి చేయూత..

### రూ.50,116 విరాళం అందించిన ఏనుగు మనోహర్ రెడ్డి కుటుంబం

**వేములవాడ, జులై 26 (జనం సాక్షి)**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజ్‌పల్లి గ్రామ శ్రీ మడేలేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి  కుటుంబ సభ్యులు ఆదివారం రూ. 50,116 విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణ పనులకు చేయూతగా అందించిన ఈ విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు స్వీకరించారు. ఆలయ నిర్మాణానికి ఉదారంగా విరాళం అందించిన ఏనుగు మనోహర్ రెడ్డి కుటుంబ సభ్యులకు శాత్రాజ్‌పల్లి రజక సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఆధ్యాత్మిక అభివృద్ధికి తోడ్పడే ఉద్దేశంతో ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన ఏనుగు మనోహర్ రెడ్డి కుటుంబం సేవాభావానికి నిదర్శనమని కొనియాడారు. సమాజంలో ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు వనపర్తి గంగయ్య, పొన్నాల మోహన్, మాజీ ఉపసర్పంచ్ చింతలతాడం మల్లయ్య,వనపర్తి మల్లేశం,కొన్నాల రఘుపతి,వనపర్తి జగన్, పొన్నాల మల్లేశం, రజక సంఘ సభ్యులు, యువజన సంఘ సభ్యులు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి,అడ్వకేట్ గుడిసె సదానందం,మ్యాకల శ్రీనివాస్, రేగుల రాజేశం,నల్ల సతీష్ రెడ్డి, వికృర్తి  సాయిబాబు, మిట్టపల్లి అనిల్, గుడిసె అనిల్, గుడిసె పురుషోత్తం, బండ మహేందర్,గుడిసె దాసు,బండి అనిల్, నాగి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో సౌకర్యాల కొరత..

# ప్రజలకు అవస్థలు!

**వాహనాల కోసం షెడ్యూలు నిర్మించాలి:**

నిత్యం వందలాది మంది కలెక్టరేట్ కార్యాలయానికి వస్తూ ఉంటారని ఉద్యోగస్తులు, అభ్యర్థులు వారి యొక్క వాహనాలు పార్కింగ్ చేసే ప్రదేశంలో షెడ్డు లేకపోవడంతో ఎండలోనే పార్క్ చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఎట్టి పరిస్థితులలో వాహనాలకు షెడ్డులు నిర్మించి ఇవ్వాలని వారు అధికారులను కోరుతున్నారు.

**కనీస తనిఖీలు కరువు:**

కలెక్టర్ కార్యాలయానికి వచ్చే వారిని కనీసం తనిఖీలు చేయకపోవడం విడ్డూరంగా ఉందని, కార్యాలయానికి ఎవరు వస్తున్నారు ఎవరు వెళ్తున్నారు సమస్యల పైన వస్తున్నారా లేదా అని కనీసం పట్టించుకునేవారు లేరని ప్రజలు వాపోతున్నారు.

**శుభ్రం చేయని మున్సిపల్ సిబ్బంది:**

కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు కలెక్టర్ కార్యాలయ ఆవరణ లోనికి వర్షం నీరు చేరుతుంది. అదేవిధంగా మొక్కల ఆకులు చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా ఉన్నప్పటికీ మున్సిపల్ సిబ్బంది మాత్రం పలుమార్లు ఫిర్యాదులు చేస్తే తప్ప శుభ్రం చేయడం లేదని, ఇన్ని సమస్యలు ఉన్న జిల్లా కలెక్టరేట్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## మేరు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

**ఆర్మూర్,జూలై 26(జనంసాక్షి):**

ఆర్మూర్ పట్టణంలో మేరు సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవం ఆదివారం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు, రాష్ట్ర మేరు కార్పొరేషన్ చైర్మన్ వెంకట రాజం హాజరైనారు. మున్సిపల్ చైర్ పర్సన్ గోనె లహరి రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేరు సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఇటీవల రాష్ట్ర మేరు కార్పొరేషన్ చైర్మన్, వైస్ చైర్మన్ లను కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిందన్నారు.మేరు సంఘం సభ్యులు కూడా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తిరుమల,మేరు సంఘం అధ్యక్షుడు దికొండ లక్ష్మణ్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.





## రైతులకు సబ్సిడీతో జిప్సం బ్యాగులు పంపిణీ

**గాంధారి జూలై 26 జనంసాక్షి :**

గాంధారి మండలంలోని మాత్యసంగెం గ్రామంలో ఆదివారం రైతులకు తెలంగాణ ప్రభుత్వం తరపున 90 శాతం సబ్సిడీతో వచ్చిన జిప్సం బ్యాగులను గ్రామ సర్పంచ్ వందన బలవంతరావు చేతుల మీదుగా రైతులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు 90% సబ్సిడీ ద్వారా జిప్సం బ్యాగులు అందించిన స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో అర్హులైన రైతులందరూ జిప్సం బ్యాగులను తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుచ్చి స్వామి, వార్డు మెంబర్లు, విడిసి చైర్మన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామ సర్పంచ్,నాయకులు



**కమ్మర్పల్లి జూలై 26(జనంసాక్షి)**

మండలంలోని ఉప్లూర్ గ్రామానికి రూ.5 కోట్ల 17 లక్షల వ్యయంతో బైపాస్ బీటీ రోడ్డు మంజూరు చేసిన సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎనుగందుల శైలేందర్ డిసిసి ప్రధాన కార్యదర్శి నడుకుడ మోహన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం రోజున హైదరాబాద్ లో మంత్రి దాసరి సీతక్క నుకలిసి శాలువాతో సన్మానించి గ్రామ ప్రజలందరి తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి దాసరి సీతక్క ను తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ సభ్యులు బస వేణుగోపాల్ యాదవ్ సమక్షంలో హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలుసుకొని ఉప్లూర్ గ్రామ అభివృద్ధి కొరకు ఇంకొన్ని నిధులు అవసరమని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తక్కురి శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు డా. నరేష్, వార్డు సభ్యులు దాసరి రాకేష్,సాధుల్లా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం రాజేశ్వర్ రెడ్డి,అడ్వకేట్ సుంకరి విజయ్,నజీర్ తదితరులు ఉన్నారు.

### శభాష్ సర్పంచ్ సాబ్..!...

## ఆదర్శంగా నిలుస్తున్న సర్పంచ్, ఉప సర్పంచ్

**పెద్ద కొడప్గల్ జూలై 26 (జనంసాక్షి):**



మండలంలోని పోచారం గ్రామానికి చెందిన సర్పంచ్ బాలాజీ రావు పటేల్, ఉప సర్పంచ్ రాజు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. చిన్న చిన్న పదవులు రాగానే కొందరు హుందాతనాన్ని ప్రదర్శిస్తుంటారు. కానీ గ్రామానికి ప్రథమ పౌరుడైన సర్పంచ్ బాలాజీ రావు పటేల్, ఉప సర్పంచ్ రాజు గతాన్ని మరువకుండా కూలి పనులకు వెళ్తుంటారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ స్తంభాలకు వీధి బల్బులు బిగించడంతోపాటు పారిశుధ్య పనులను దగ్గరుండి చేయిస్తుంటారు. ఇటీవల నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రక్రియ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ పత్రాలు నింపుటలో గ్రామస్తులకు సహకరించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పట్టుబట్టి గ్రామానికి దశాబ్దాల కలలైన చౌకధరల దుకాణం, బస్సు సౌకర్యం కల్పించారు. హుందాతనం ప్రదర్శించకుండా గ్రామస్తులతో కలిసిమెలిసి ఉంటూ గ్రామస్తుల మన్ననలను పొందుతున్నారు. శభాష్ సర్పంచ్ సాబ్..! అంటూ పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

# ఇది యువత విజయం

### తాళ్లపల్లి మనోజ్ గౌడ్

**సుల్తానాబాద్,జూలై 26 (జనంసాక్షి) :**



యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అన్నది నిరూపించారని బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ స్పష్టం చేశారు. యువత ఉద్యమాలకు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం సువర్ణ అక్షరాలతో లిఖించబడ్డదని తెలిపారు. యువత అదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని మనోజ్ గౌడ్ సూచించారు.సీజెపి కాక్రోచ్ పార్టీ యువత చైతన్యం ఇలాగే కొనసాగాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ను నిలదీయాలని సూచించారు.ఇది యువత గొప్ప విజయం గా తాళ్లపల్లి మనోజ్ గౌడ్ అభివర్ణించారు.బిజెపి పార్టీకి ఇది చెంపపెట్టు లాంటిదని తెలిపారు.

## భీంగల్ పట్టణంలో ఇసుక విధానాన్ని పారదర్శకంగా,చట్టబద్ధంగా నిర్వహిస్తున్నాం

### భీంగల్ సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ పత్రిక సమావేశం

**భీంగల్ టౌన్ ,జూలై 26 (జనంసాక్షి)**




భీంగల్ పట్టణంలోని సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పతాని కృష్ణ,కమిటీ సభ్యులు మండల కేంద్రంలో అమలు అవుతున్న ఇసుక విధానాన్ని వివరించడానికి పత్రిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పతాని కృష్ణ మాట్లాడుతూ, తమ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఇసుక రవాణా చట్టబద్ధంగా, నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా, నిజమైన లబ్ధిదారులకు అందిస్తున్నామని, లబ్ధిదారులు మన ఇసుక వాహనం అనే ఆన్ లైన్ అప్లికేషన్ ద్వారా మున్సిపల్, ఎంఆర్ఓ కార్యాలయానికి దరఖాస్తు చేసుకొని వచ్చే ఓటీపీ ద్వారా లాగిన్ అయ్యి తమ ఇంటి నిర్మాణానికి కావలసిన ఇసుకను పొందుతున్నారని స్పష్టం చేశారు.అలాగే కమిటీకి చెందిన చందన రాజేశ్వర్ మాట్లాడుతూ, ఇసుక విధానాన్ని అమలు చేసే ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు తావులేదని,ఏ రాజకీయ పార్టీతో అనుకూలంగా వ్యవహరించేది లేదని, రాజకీయ ఒత్తిడికి తలొగ్గమని వెల్లడించారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై కనీస అవగాహన లేని కొంతమంది నాయకులు తమ ఉనికి కోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సర్వసమాజ్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పతాని కృష్ణ, ఉపాధ్యక్షుడు రఘు,క్యాషియర్ భూమేష్,రైటర్ రాజు,గంగాధర్,తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి : డీఎస్పీ శ్రీనివాస్ రావు

**సదాశివనగర్, జూలై26 (జనంసాక్షి):**

గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అత్యంత అవసరమని ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం సదాశివనగర్ రైతు వేదికలో నిర్వహించిన ప్రజా అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలోని శాంతిభద్రతల పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించే అంశాలపై అధికారులు, గ్రామ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. గ్రామానికి చెందిన వీపీఓ ఏఎస్ఐ జగదీష్, వీసీ రంజిత్ గ్రామ పరిస్థితులపై డీఎస్పీకి వివరించారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచిత ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ వెల్లడించవద్దని ప్రజలకు సూచించారు. సైబర్ వారియర్ పీసీ సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మత్తు పదార్థాల వినియోగం సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, యువత వాటికి దూరంగా ఉండాలని డీఎస్పీ సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు.ప్రతి గ్రామంలో అధిక సంఖ్యలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు నేరస్తులను వేగంగా గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొంటూ గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఈ దిశగా చొరవ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో




సదాశివనగర్ సీఐ బి. సంతోష్ కుమార్, ఎస్సై ఎం.పుష్పరాజ్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ అభివృద్ధికి మరో రూ.99.40 కోట్లు

- మొత్తం నిధులు రూ.249.40 కోట్లకు చేరిక
- సీఎంకు ధన్యవాదాలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 26 (జనం సాక్షి) :తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 99.40 కోట్లు మంజూరు చేసింది. సంబంధిత శాఖ అధికారులు శనివారం రాత్రి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. తాజా నిధుల మంజూరుతో ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం విడుదల చేసిన మొత్తం నిధులు రూ.249.40 కోట్లకు చేరుకున్నాయి.రాష్ట్రంలోనే అత్యంత ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటిగా వెలుగొందుతున్న రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం దశల వారీగా నిధులు కేటాయిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.50 కోట్లు, 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.100 కోట్లు విడుదల చేయగా, ఇప్పుడు మరో రూ.99.40 కోట్లు మంజూరు చేయడంతో అభివృద్ధి పనులు మరింత వేగంగా జరగనున్నాయి.సీఎం రాజన్న ఆలయంపై ప్రత్యేక దృష్టి ఆలయ అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ పరిసరాలను ఆధునీకరించడం, యాత్రికులకు విశాలమైన వసతులు కల్పించడం వంటి లక్ష్యాలతో ఈ పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు సుమారు 45 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.శనివారం విడుదలైన నిధులతో మిగిలిన నిర్మాణాలు, మౌలిక వసతుల అభివృద్ధి, ఆలయ పరిసరాల సుందరీకరణ, భక్తుల కోసం సౌకర్యాల కల్పన వంటి పనులను వేగవంతం చేయనున్నారు. రాజన్న ఆలయం మరింత అభివృద్ధి చెందడంతో భక్తుల సంఖ్య కూడా పెరగనుందని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం నిధుల మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధిని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు సాగుతోందన్నారు.రాజన్న ఆలయ అభివృద్ధిపై శృంగేరి పీఠాధిపతులు శ్రీ విధుశేఖర భారతి స్వామిని పలుమార్లు కలిసి వారి సలహాలు, సూచనలు తీసుకుని పనులు చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలోనే మరోసారి శృంగేరి వెళ్లి స్వామివారిని కలిసి వారి సూచనలు తీసుకుంటామని చెప్పారు.రాజన్న ఆలయం తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తుల ఆరాధ్య దైవంగా నిలిచిందని, ఆలయ విస్తరణ పూర్తయితే ఆధ్యాత్మిక కేంద్రంగానే కాకుండా పర్యాటక రంగంలోనూ ప్రాధాన్యం సంతరించుకుంటుందన్నారు. భారీ నిధుల విడుదలతో ఆలయ అభివృద్ధి పనులు మరింత వేగవంతమవుతాయని, త్వరలోనే స్వామివారి దర్శనానికి భక్తులకు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆది శ్రీనివాస్ తెలిపారు.

# శాకాహారమే ఆరోగ్యానికి శ్రీరామరక్ష



రాయికల్, జూలై 27 (జనం సాక్షి):మాంసాహారం మానేయండి.. శాకాహారం భుజించండి" అనే సందేశంతో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ రాయికల్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో భారీ శాకాహార అవగాహన ర్యాలీ నిర్వహించారు. దాదాపు 100 మందికి పైగా సభ్యులు గాంధీ చౌక్ నుంచి అంగడి బజార్ వరకు ప్రధాన రహదారుల గుండా క్రమశిక్షణతో ర్యాలీ నిర్వహిస్తూ శాకాహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, మూగజీవాలను హింసించవద్దని నినాదాలు చేశారు.ప్రజలు మాంసాహారం మానేసి శాకాహారాన్ని అలవర్చుకోవాలని, మనుషులతో సమానంగా మూగజీవాలకు కూడా ఈ భూమిపై జీవించే హక్కు ఉందని పేర్కొన్నారు. ర్యాలీ సందర్భంగా ఓ సామాజిక వర్గం నిర్వహిస్తున్న బోనాల కార్యక్రమం వద్దకు చేరుకున్నప్పుడు నినాదాలు నిలిపివేసి, క్రమశిక్షణతో ముందుకు సాగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రాణిని సంరక్షించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి మనిషి బాధ్యత అని అన్నారు. శాకాహారం సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుందని, ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, జ్ఞాపకశక్తి, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఎం. సత్యనారాయణ, కన్వీనర్ లక్ష్మారెడ్డి, రమేష్‌బాబు, లత, మమత, భూపతిరాజు, సునీత, లక్ష్మి, తిరుపతి, లక్ష్మణ్, గుడికోట ఆలయ చైర్మన్ మచ్చ శ్రీధర్, గంప ఆనందం, చౌదారపు లక్ష్మీనారాయణ, పిప్పరి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు నాగినేని పరామర్శ



ముత్తారం జూలై 26(జనంసాక్షి) ముత్తారం మండలం ఓడేడ్ గ్రామ ఎస్టీ కాలనీ చెందిన పోలం మల్లక్క ఇటీవలే అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆదివారం మాజీ జెడ్పిటిసి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగినేని జగన్ మోహన్ రావు పరామర్శించి,మృతురాలి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించి మృతురాలి కుటుంబానికి 2000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.అదే గ్రామానికి చెందిన శీలం అశోక్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి,మృతుడి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఆయన వెంట సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు,కమాన్ పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోల్లొని బుచ్చిరావు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్,మాజీ ఎంపిటిసి శీలం తిరుపతి,కెవిచారి,వార్డు సభ్యులు కోలిపాక లక్ష్మీ చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్కినేని కర్ణాకర్ రావు,దేవునూరి సదానందంతో పాటు తదితరులు ఉన్నారు.

# సర్కారు బడుల్లో విద్యార్థులకు వెంటనే యూనిఫామ్‌లు అందించాలి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి





**కరీంనగర్ టౌన్, జూలై 26 (జనం సాక్షి):**ప్రభుత్వ, ఎయిడెడ్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ రెండు జతల యూనిఫామ్‌లను వెంటనే అందించాలని సీపీఎం కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలో రెండు జతల యూనిఫామ్‌లు ఇస్తామని ప్రకటించినప్పటికీ జూలై నెలాఖరు వచ్చినా జిల్లాలోని అనేక పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్‌లు అందలేదని విమర్శించారు. విద్యాశాఖ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం జూన్ 15లోపు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజన ఏర్పాట్లు పూర్తి కావాల్సి ఉన్నా అమలు కాలేదని అన్నారు.యూనిఫామ్‌ల పంపిణీలో జాప్యం వల్ల వేలాది మంది విద్యార్థులు ఇప్పటికీ పాత దుస్తులతోనే పాఠశాలలకు వెళ్తున్నారని పేర్కొన్నారు. ఆగస్టు 15లోపు పంపిణీ పూర్తవుతుందని ముఖ్యమంత్రి, ఆగస్టు 24 వరకు పూర్తవుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెప్పడం వల్ల తల్లిదండ్రుల్లో గందరగోళం నెలకొందని విమర్శించారు.ఇకపై ఆలస్యం చేయకుండా వస్త్రాల సరఫరా, కుట్టింపు పనులను వేగవంతం చేసి ప్రభుత్వ, ఎయిడెడ్, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్‌లను వెంటనే పంపిణీ చేయాలని వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.

# జమ్మికుంటలో ఘనంగా అవోపా మెరిట్ అవార్డ్స్-2026 కార్యక్రమం

- విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశం
- ఆవోపా అధ్యక్షులు ఆకినపల్లి శ్రీనివాస్



జమ్మికుంట,జూలై 26 (జనం సాక్షి):జమ్మికుంట పట్టణంలో ఆర్యవైశ్య అవోపా జమ్మికుంట ఆధ్వర్యంలో "అవోపా మెరిట్ అవార్డ్స్ 2026" కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సంఘ సభ్యులు,పెద్దలు,విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.10వ తరగతి, ఇంటర్, డిగ్రీ ఇతర పోటీ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థులను అవోపా సంఘం గుర్తించి మెమెంటోలు,ప్రశంసా పత్రాలతో సత్కరించింది.వేదికపై సంఘ ముఖ్య నాయకులు, అధికారులు పాల్గొని అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా అవోపా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే ఈ అవార్డుల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ప్రతి ఏటా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం అవోపా అధ్యక్షులు అకినపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆవోప అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి వెంకటేశం,రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరబోయిన రమేష్,సామానారాయణ,పివి రామకృష్ణ,జిల్లా బాధ్యులు ఐత సుధాకర్,మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్,ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు లెంకలపల్లి శరత్ కుమార్,జమ్మికుంట అవోపా అధ్యక్షులు అకినపల్లి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి నగేష్,మంచాల రాంబాబు, జోన్ ట్రెజరర్ బచ్చు రమేష్, సంఘం సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కల్దుర్కి విఠలేశ్వర ఆలయంలో తొలి ఏకాదశి పూజలు



**బోధన్, జూలై 26 (జనంసాక్షి ) :** బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలోని విఠలేశ్వర ఆలయంలో తొలి ఏకాదశి పురస్కరించుకొని ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాఢశుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కల్దుర్కి గ్రామంలో శ్రీ విఠలేశ్వర మందిరం వద్ద ఏకాదశి రోజు ప్రత్యేక పూజలు మరియు భజన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ రోజు ద్వాదశి రోజున అన్న ప్రసాదం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ప్రతి సంవత్సరం కూడా ఇదేవిధంగా ద్వాదశి రోజున అన్న ప్రసాద నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలియజేశారు. ఆ పాండురంగని యొక్క ఆశీస్సులు గ్రామంపై ఎల్లవేళలా ఉండాలని పాడిపంటలతో గ్రామం సమృద్ధిగా సమృద్ధి చెందాలని ఆ భగవంతుణ్ణి వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జ్యోతి శంకర్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బంటు గంగాధర్, మాజీ సర్పంచ్ ప్రకాష్ పటేల్, గ్రామ పెద్దలు మొగులయ్య, లక్ష్మణ్, రాంజీ, దిగంబరు గురుజీ, అశోక్, పిరాజీ, బాలు, శంకర్, పూజారులు సిద్దయ్యప్ప, ప్రసాద్ భజన మండలి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

### ఓసీ జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పూసల ప్రభావతిరెడ్డి ఉదారత



**హుజూరాబాద్, జులై 26 (జనం సాక్షి)** :ఓ నిరుపేద మృతురాలి కుటుంబానికి బియ్యం, ఆర్థిక సాయం అందజేసి ఉదారత చాటుకున్నారు ఓసీ జేఏసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పూసల ప్రభావతిరెడ్డి. ఎల్కతుర్తి మండలం జీల్గుల గ్రామానికి చెందిన బందే అలీ భార్య మొహమ్మద్ షరీఫా ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న పూసల ప్రభావతిరెడ్డి ఆదివారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మొహమ్మద్ షరీఫాది నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబానికి తన వంతు సాయంగా 50 కిలోల బియ్యం, ఆర్థిక సాయం అందజేసి క్లిష్టపరిస్థితిలో ఆ కుటుంబానికి అండగా నిలిచారు. అలాగే గడ్డం రాజమ్మ ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకొని ఆ వృద్దురాలిని ప్రభావతిరెడ్డి సందర్శించారు. వృద్దురాలికి 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభావతిరెడ్డి మాట్లాడుతూ...కష్టాల్లో ఉన్నవారికి తోడుగా నిలవడం మనందరి సామాజిక బాధ్యత అని అన్నారు. నిరుపేదలకు సేవ చేయడం మానవత్వం, ఐక్యతను బలోపేతం చేస్తాయన్నారు. మునుముందు కూడా ఆపదలో ఉన్న పేదలకు ఓసీ జేఏసీ మహిళా విభాగం తరుపున తన వంతు సహాయం అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కాగా పూసల ప్రభావతిరెడ్డి సేవాగుణాన్ని ఆ గ్రామస్తులు అభినందించారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపక సంఘ జిల్లా కార్యవర్గాల ఎన్నికలు పూర్తి




**కరీంనగర్ టౌన్, జూలై 26, ( జనం సాక్షి)**తెలంగాణ ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల కార్యవర్గాల ఎన్నికలు కరీంనగర్ ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా డా. ఎం. సత్యప్రకాశ్, కార్యదర్శిగా డా. జి. శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా డా. ఎ. రాజశ్రీ, ఉపాధ్యక్షుడిగా టి. రాజయ్య, స్టేట్ కౌన్సిలర్గా బూర్ల వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా డా. ఎన్. సంగీతారాణి, కార్యదర్శిగా డా. ఎ. శ్రీనివాస్, కోశాధికారిగా డా. ఈ. రాజకుమార్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడిగా జి. శ్రీధర్‌రావు, కార్యదర్శిగా డా. ఎ. ప్రసాద్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా డా. జి. పురుషోత్తం, కార్యదర్శిగా డా. చి. మారుతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను టీజీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కడారు సురేందర్ రెడ్డి అభినందించారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో విద్యార్థినిల ప్రతిభ



**మల్యాల జూలై 26 (జనం సాక్షి)**కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో జూలై 25న జరిగిన జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ యోగ పోటీలలో తాటిపెల్లి గురుకుల పాఠశాల విద్యార్థినిలు 10 వ తరగతి కేటగిరీలో కమలినీ సిల్వర్ మెడల్, మనోజ్ఞ బ్రాంజ్ మెడల్,8 వ తరగతి కేటగిరీలో గీతిక సిల్వర్ మెడల్, ఋత్వికశ్రీ బ్రాంజ్ మెడల్,5వ తరగతి కేటగిరీలో సాత్విక సిల్వర్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ మానస,పిఈటి మధులిక ప్రకటనలో తెలిపారు.



### సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ స్కీం

# అమలు చేయాలని జనజాగరణ యాత్ర

**కోరుట్ల, జూలై 26(జనం సాక్షి )**ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలంటే సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ) విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓ పి ఎస్ )ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన జనజాగరణ యాత్రలో టీజీయూఎస్ (తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం) జగిత్యాల జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ఆదివారం రోజున కోరుట్ల లోని జూనియర్ కళాశాల గ్రౌండ్ నుంచి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ క్యాంపు కార్యాలయం వరకు నిర్వహించిన మోటార్ సైకిల్ ర్యాలీలో టీజీయూఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు పాల్గొని సంఘీభావం తెలిపారు. రాష్ట్ర కన్వీనర్ సీతప్రజ్ఞ ఆధ్వర్యంలో జరిగిన ఈ యాత్రలో వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యదర్శి ప్రభుకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో చరవాణి ద్వారా స్పందించిన ఆయన, సీపీఎస్ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ అంశాన్ని పార్టీ దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీంను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతానని పేర్కొన్నారు. అలాగే ఈ సమస్యను అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీజీయూఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్, రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, సాయిరెడ్డి, కోగేల కృష్ణ, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, అంబటి భూమేశ్వర్, శివరామకృష్ణ, సర్వ సతీష్, మ్యాన పవన్, సాయి కుమార్, సుమలత, భవాని, వందన, రాధ, సంధ్య, శ్వేత, రజిని, ఉదయరూప తదితరులు పాల్గొన్నారు.

# కూర సావిత్రికి అవార్డు ప్రదానం



**ముస్తాబాద్ జులై 26( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన నిరుపేద సామాన్య మహిళా ,వృద్ధులకు, అనాధలకు వికలాంగులకు, అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ నిర్వహించి ఎనిమిది నెలలు అవుతుంది. రాష్ట్రస్థాయి జిల్లాస్థాయిలో మంచి పేరు తెచ్చుకున్నారు. హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం బహుజన సాహితీ అకాడమీ లో అన్నపూర్ణమ్మ ఫౌండేషన్ కు బెస్ట్ సోషల్ వర్కర్ నేషనల్ అవార్డు ఫౌండేషన్ సభ్యులు కుర్ర సావిత్రి గొప్ప విజయలక్ష్మి బొప్ప పద్మలత మద్ది వేణి స్వరూప పిల్లల మరి విజయ బహుజన సాహితీ అకాడమీ ప్రెసిడెంట్ నల్ల రాధాకృష్ణ నేషనల్ జనరల్ సెక్యూరిటీ డాక్టర్ యు సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథి వడ్లూరి లక్ష్మణ్ సాంఘిక సంక్షేమ మంత్రివర్యులు వారి చేతుల మీదుగా ఫౌండేషన్ సభ్యులు బెస్ట్ సోషల్ వర్కర్ నేషనల్ అవార్డు2026 తీసుకోవడం జరిగింది

# రాజన్న ఆలయానికి నిధులు మంజూరు పట్ల హర్షం



**రుద్రంగి జూలై 26( జనం సాక్షి)**రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారంఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన ఆలయ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం పెద్ద మనసుతో నిధులు మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి విడతలో 50 కోట్లు, 2024లో రెండవ విడతగా 100 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతోనే ఇప్పటివరకు 45 శాతం ఆలయ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. శుక్రవారం మరో 99 కోట్ల 40 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ జీవో ఇవ్వడం నిజంగా అభినందనీయం.వేములవాడను టెంపుల్ సిటీగా చేస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోంది. ఇప్పటికే దాదాపు వెయ్యి కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, దశలవారీగా నిధులు విడుదల చేస్తున్నారు.ఈ .ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం ప్రతి సామాన్యునికి అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అవిలాష్, నాయకులు గట్ల మీనయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, పల్లి గంగాధర్,పుటుకపు మహేష్,గుగ్గిళ్ళ వెంకటేషే, నరసయ్య తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్

### సాహు మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



**గోదావరిఖని, జనంసాక్షి** :

దేశంలో ప్రధానంగా తన సంస్థానంలో ప్రజలకు బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ అని వక్తలు కొల్హాపూర్ సంస్థానం మహారాజు సాహు మహారాజ్ సేవలను కొనియాడారు, సాహు మహారాజ్ జయంతి,. రిజర్వేషన్ల డే సందర్భంగా, ఆదివారం గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ ట్రస్ట్ భవన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్, మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, ప్రముఖ అంబేద్కర్ రిస్టు, మంతెన మధు మాట్లాడారు, దేశంలోనే ప్రధమంగా తన సంస్థానంలో బీసీలకు సమన్యాయం కావాలని రిజర్వేషన్ల ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని భావించి 50% రిజర్వేషన్లను అమలు చేసిన గొప్ప మహోన్నతుడు ఛత్రపతి సాహు మహారాజ్ అని అన్నారు, ఆయన విగ్రహాన్ని గోదావరిఖని పట్టణంలో ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఏఐటీయూసీ, డి.ఎస్.పి, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ , మేయర్ మహంకాళి స్వామికి విజ్ఞప్తి చేశారు, బాబాసాహెబ్ అంబేద్కర్ కు ఆర్థిక సహకారం అందించి అంబేద్కర్ కి చేయూతనిచ్చిన మహనీయుడు సాహు మహారాజు అని ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెగడపల్లి నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు కంపెల్లి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కృష్ణయ్య ఏఐటీయూసీ నాయకులు కందుకూరి రాజారత్నం,, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు, ఆకునూరి బాలంకుస్, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 15వ రోజు నిరసనలు

- నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరైన విద్యుత్ ఉద్యోగులు
- ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్

కొత్తపెల్లి, జూలై 26 (జనం సాక్షి) : యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని కోల్, యాష్ హ్యాండ్లింగ్ విభాగాల నిర్వహణను ప్రైవేటుపరం చేయడానికి ప్రభుత్వం టెండర్లు పిలవడాన్ని నిరసిస్తూ, విద్యుత్ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఉద్యోగులు చేపట్టిన ఆందోళన 15వ రోజుకు చేరుకుంది. టీజీపీఈజేఏసీ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు కరీంనగర్ సూపరింటెండింగ్ ఇంజనీర్ టీజీఎన్‌పీడీసీఎల్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం కార్యాలయ ప్రాంగణంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అదేవిధంగా టీజీ ట్రాన్స్‌కో జోనల్ కార్యాలయ ఆవరణలో కూడా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ




కార్యక్రమంలో నాయకులు మహేందర్‌రావు, శ్రీనివాస్, రఘు, రాజు, సంపత్‌కుమార్, సంతోష్, రమేష్, పవన్‌కుమార్‌తో పాటు పెద్ద సంఖ్యలో విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఘనంగా భీంగల్ నూతన న్యాయస్థాన ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథులుగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తులు

**భీంగల్ టౌన్,జులై 26(జనం సాక్షి)**భీంగల్ పట్టణంలో ఆదివారం నూతన జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయస్థానాన్ని హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ తంగిరాల మాధవి దేవి,జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారభించారు.మొదటి రోజు కోర్టు నిర్వహణలో భాగంగా 5 సివిల్ కేసుల ట్రయల్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మీ మాట్లాడుతూ,భీంగల్ న్యాయస్థాన ఏర్పాటుకు కృషిచేసిన జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేశారు. అలాగే కోర్టు ఏర్పాటుకు తొడ్పడిన ఆర్మూర్ జడ్జి లక్ష్మీ గారికి,ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి సహకరించిన ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులకు,పత్రిక విలేకరులకు,ప్రజలకు,జిల్లా అధికారులకు,పోలీసులకు తన అభినందనలు తెలియచేశారు.ఈ



ప్రాంతంలో కోర్టు ఏర్పాటు వల్ల భీంగల్ మండలంతో పాటు,సిరికొండ, కమ్మర్ పల్లి,మోర్తాడ్,ఎర్గట్ల ప్రాంత ప్రజలు కేసుల నిమిత్తం ఆర్మూర్ వెళ్ళవలసిన పనిలేదని వివరించారు.ఈ సందర్బంగా జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నాకు చదువు,సంస్కారం నేర్పిన ఈ భీంగల్ నేలను తాను ఎప్పటికి మర్చిపోలేనని,ఇక్కడ కోర్టు ఏర్పాటు లింబాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దయ వల్లే జరిగిందని పేర్కొన్నారు.

# ధర్మపురి బీజేపీ ఆధ్వర్యంలో 8వ వార్డు డ్రైనేజీ, రోడ్ల పనులను పరిశీలన

**ధర్మపురి జగిత్యాల జిల్లా జూలై 26(జనంసాక్షి)** : ఈరోజు భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్ 8వ వార్డులో జరుగుతున్నటువంటి డ్రైనేజీ మరియు రోడ్ల పనులను పరిశీలించడం జరిగింది.పట్టణంలో ఇటీవల నిర్మించిన డ్రైనేజీ మరియు రోడ్లు పూర్తిగా నాణ్యత లేకుండా నిర్మిస్తున్నారని తెలుసుకొని ఎనిమిదో వార్డులో పరిశీలించగా అక్కడ డ్రైనేజీలో ఇప్పటికే పలుమార్లు నాణ్యత లేక కూలిపోయాయని అక్కడి స్థానికులు తెలపడమే కాకుండా స్వయంగా చూసినప్పుడు కూడా పరిస్థితి అలాగే ఉంది, అభివృద్ధి పేరు మీద నాసిరకం పనులు చేస్తూ అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ధర్మపురి పట్టణ ప్రజాధనాన్ని వృధా చేస్తూ పట్టణ ప్రజలని తప్పుదోవ పట్టిస్తున్నారు,ఇదా మీ అభివృద్ధి. నాణ్యతలేని రోడ్డులు . పారిశుద్ధ్య కార్మికుల పార కూడా పట్టలేని ఇరుకైన డ్రైనేజీలు. ఇప్పటికే పలుమార్లు నాణ్యత లేక కూలిపోయినటువంటి డ్రైనేజీలు . కనిపిస్తున్న



కాంట్రాక్టర్ల పనితనం. నిదర్శనంగా మారిన కాంగ్రెస్ నాయకుల అభివృద్ధి, ఇప్పటికైనా ధర్మపురిలో జరిగే అభివృద్ధి పనులు నాణ్యతతో కూడిన విధంగా నిర్మించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది, లేనియెడల భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి శ్రీనివాస్ గారు పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందాస్ సత్యనారాయణ సంఘీ మాధవ్ ఉపాధ్యక్షులు సుంకు మధుసూదన్ బీజేవైఎం నాయకులు మండలోజు సురజ్, కార్యదర్శి ఠాగూర్ రాకేష్ మాడిశెట్టి శివసాయి, బడుగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించకపోతే ఆగస్టు 4న ‘ఛలో బస్ భవన్’

### ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలి: ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం

**కరీంనగర్ టౌన్, జూలై 26, ( జనం సాక్షి)**రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులకు రావాల్సిన పే రివిజన్, ఇతర బకాయిలను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టమైన ప్రకటన చేయకపోతే ఆగస్టు 4న హైదరాబాద్‌లోని బస్ భవన్ వద్ద ఛలో బస్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కరీంనగర్ జోన్ (ఉత్తర తెలంగాణ) గౌరవ అధ్యక్షుడు ఓరుగంటి రమణారావు హెచ్చరించారు. కరీంనగర్‌లోని తారక్ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2017, 2021 పే రివిజన్‌లకు సంబంధించిన బకాయిలు ఇప్పటికీ వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులకు అందలేదని తెలిపారు. దాదాపు 15 వేల మంది రిటైర్డ్ ఉద్యోగులకు ఒక్కొక్కరికి రూ. 6 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు బకాయిలు రావాల్సి ఉందని పేర్కొన్నారు.



ఉద్యోగుల ఆరోగ్య సంక్షేమం, వైద్య సేవలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించాలని, రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన అన్ని బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆగస్టు 4న బస్ భవన్ వద్ద భారీ స్థాయిలో నిరసన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర, జోనల్ నాయకులు పాల్గొన్నారు.

# బోర్‌వెల్ రీఛార్జ్ కార్యక్రమం ప్రారంభం



**ముస్తాబాద్, జులై 26 (జనం సాక్షి):**ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో బోర్‌వెల్ రీఛార్జ్ కార్యక్రమం, ఇంకుడు గుంతల ఏర్పాటుకు ముగ్గు వేయడం జరిగింది. వీబీజీ, రామ్ పథకం కింద ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ తమ బోర్‌వెల్‌ల వద్ద గుంతలు తవ్వి నీటి నిల్వకు చర్యలు తీసుకోవాలని కోరారు. భూగర్భ జలాలు పెంపొందేందుకు, బోర్‌వెల్‌లలో నీరు నిల్వ ఉండేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ముస్తాబాద్ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్, ఎంపీడీవో లచ్చాలు, ఏపీఎం ఆనంద్, కార్యదర్శి నవ్య, బీజేపీ నాయకుడు కరెడ్ల రమేష్ రెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ అమరవీరుల త్యాగం మరువలేనిది

### బి,ఆర్,ఎస్,వి,రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్

**సిరిసిల్ల టౌన్ జులై 26 (జనం సాక్షి)**కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీర జవాన్లకు బీఆర్‌ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం ప్రదర్శించిన అపార ధైర్యసాహసాలు, దేశభక్తి యావత్ భారతీయులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు తమ ప్రాణాలను అర్పించిన అమర జవాన్ల త్యాగాలను దేశం ఎన్నటికీ మరువదని అన్నారు. యువత అమర వీరుల త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధి, దేశ రక్షణ పట్ల బాధ్యతతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బక్కని వేణు యాదవ్, మల్యాల ప్రవీణ్, శివ, ధనికే రాజు, రాము, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# పేకాటస్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**చిగురుమామిడి జులై 26(జనంసాక్షి):**మండల పరిధిలోని రేకొండ గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్ ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి మెరుపు దాడి నిర్వహించారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు జరిపిన ఈ దాడిలో మొత్తం 12మంది పేకాటరాయుళ్లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 26వేల రూపాయల నగదుతోపాటు,జూదానికి ఉపయోగిస్తున్న11స్మార్ట్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్సై జగదీశ్వర్ హెచ్చరించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.



# 40 ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జాకు గురి

**ముస్తాబాద్ జులై 26( జనం సాక్షి)**ముస్తాబాద్ మండలం నామాపూర్ శివారులోని గూడూరు పల్లగుట్ట లో 410 సర్వే నెంబర్లు కోట్లాది విలువైన అటవీ భూమిని దాదాపు 40 ఎకరాలను బడా బాబులుగా ఉన్నటువంటి వాళ్లు ఆక్రమించారు ఫామ్ హౌస్ కట్టుకున్నారు , ఆ భూములకు చుట్టు కంచెలు వేసుకున్నారు ఆ భూములు వారి సొంతమే అయినట్టుగా జెసిబిల ద్వారా మట్టి తవ్వకాలు చేస్తూ అడవిని పర్యావరణాన్ని దెబ్బతీస్తూ వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి చుట్టు గ్రామాలకు ఎంతో అండగా ఉన్న ఆ గుట్టలను ధ్వంసం చేయటానికి పూనుకున్నారు ప్రభుత్వం ఈ చర్యలను చూస్తూ చూడకుండా ఉంటుందదని దేని పైన తక్షణమే చర్య తీసుకోవాలని ఆ గుట్టలను పరిరక్షించాలని పర్యావరణాన్ని కాపాడాలని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గారిని సిరిసిల్లలో కలిసి మెమోరాండం ఇచ్చి ఆ గుట్టల్ని కాపాడాల్సిందిగా కోరడం జరిగింది. అంతేకాకుండా పేదలు గూడు కోసం గుడిసెలు వేసుకున్నటువంటి వాళ్ళ గుడిసెలను ధ్వంసం చేసి ఆ భూములను ఎల్లగొడుతుంది ప్రభుత్వం కానీ కోట్లాది విలువైన భూముల్ని కబ్జా చేస్తున్న వాళ్లు పట్టపగలు గుట్టలను ధ్వంసం చేస్తున్న వాళ్ళ పైన ఎందుకు చర్య తీసుకోవడం లేదు తెలియజేయాలని కోరనైనది 40 ఎకరాలు ఆక్రమించిన వారి పైన చర్యలు తీసుకొని వాల్టా చట్టానికి వ్యతిరేకంగా తవ్వకాలు చేసిన వారిపైన కేసులు నమోదు చేయాల్సిందిగా ఈ సందర్భంగా కోరనైనది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గుంటి వేణు పాల్గొనడం జరిగింది



## ఇప్పుడు విద్యార్థుల పోరాటం.. అప్పుడు దేశ రైతుల పోరాటాల విజయం



**ఎడపల్లి, జూలై 26 ( జనంసాక్షి ) :** పేపరు లీకేజీ వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా యువత ఉద్యమం వైపు మళ్లించి పోరాటం ద్వారా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయక తప్పలేదని, గతంలో కేంద్ర ప్రభుత్వంకు వ్యతిరేకంగా రైతాంగం వ్యవసాయ ఉత్పత్తుల వర్తక వాణిజ్యం ప్రోత్సాహం సదుపాయాల కల్పన బిల్లు రైతుల సాధికారత ధరలు హామీ వ్యవసాయ సేవల బిల్లు నిత్యవసర వస్తువుల సవరణ బిల్లులను గతంలో రైతుల పోరాటంతో రద్దుచేసి రైతులు విజయం సాధించడం జరిగిందని అఖిలభారత ఐక్య.రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గుమ్ముల గంగాధర్ పుట్టి నడిపి నాగన్నలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతాంగ వ్యతిరేక మూడు బిల్లులను ఆర్డినెన్స్ రూపకల్పనలో రూపంలో 2020 జూన్ 20 తేదీన తీసుకువచ్చిన 2020 బిల్లు సెప్టెంబర్ లో పార్లమెంటు ఆమోదించి చట్ట రూపం దాల్చిందన్నారు. మూడు నూతన సాగు చట్టాలకు వ్యతిరేకంగా రైతు సంఘాలు దేశవ్యాప్త ఉద్యమం మొదలు పెట్టి పలు రాష్ట్రాల రైతులు ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాదికి పైగా మకాం వేసి ఎండ చలి వానను లెక్క చేయకుండా చేసిన పోరాటంలో 740 మంది రైతులు ప్రాణాలు కోల్పోయారన్నారు. అప్పుడు కేంద్ర ప్రభుత్వం 2021న సెప్టెంబర్ తేదీన సాగు చట్టాలను రద్దు చేస్తున్నామని కేంద్రం ప్రకటించింది రైతులు పోరాటం చేసి సాధించుకున్న విజయం ఈరోజు జంతర్ మంతర్ దగ్గర పోరాటం చేసి సాధించుకున్న విద్యార్థుల పోరాటం విజయమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల నాయకులు కాశ రవి, సిద్ధ పోశెట్టి, ఇందూర్ శంకర్, కొంద్ర భూమయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు

## కార్గిల్ విజయం ప్రతి భారతీయుడికి గర్వకారణం

- నివాళులర్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 26: జనం సాక్షి** ఇందూరు: కార్గిల్ విజయం ప్రతి భారతీయుడికి గర్వకారణం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకొని ఆదివారం నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలో గల అమరవీరుల స్తూపానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 1999లో కార్గిల్ యుద్ధంలో భారత సైన్యం అసమాన ధైర్యసహసాలను ప్రదర్శించి, శత్రువులను తరిమి కొట్టి త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిందన్నారు. సుమారు 500 మంది సైనికులు తమ ప్రాణాలను అర్పించారని వారందరి త్యాగ ఫలితంతో స్వేచ్ఛగా ఉండ గలుగుతున్నామన్నారు. వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. బీజేపీ ఎప్పటికీ దేశభద్రత సైనికుల సంక్షేమానికి అత్యున్నత ప్రాధాన్యమిస్తుందన్నారు. దేశ ప్రధాని మోదీ గారి నేతృత్వంలో భారత రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. అమర జవాన్ల త్యాగాన్ని స్మరించుకుంటూ దేశ సమైక్యతను సార్వభౌమత్యాన్ని కాపాడేందుకు అంకితభావంతో పనిచేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి, 19వ డివిజన్ కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ, మహిళా మోర్చ అధ్యక్షురాలు వనిత, యువ మోర్చా అధ్యక్షులు వంశీ, కార్పొరేటర్లు బెల్లాల్ శశాంక్, మఠం పవన్, జ్యోతి మురళి, సుమిత్ర కిషోర్, ప్రసూన శ్రీనివాస్, మమత శివ, రాష్ట్ర కో కోశాధికారి విజయ్, సీనియర్ నాయకులు స్వామి యాదవ్ భూపతి తదితరులు పాల్గొన్నారు..

# మద్యపానం వద్దు.. ఆరోగ్యంగా ఉందాం..

## గండి మాసనిపేట్ ప్రజల తీర్మానం



**ఎల్లారెడ్డి జనం సాక్షి జులై 26 :** ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని గండి మాసనిపేట్ 5వ వార్డులోని ప్రజలు రామ మందిర్ వద్ద సమావేశమై మద్యం వల్ల కుటుంబాలు పాడైపోతున్నాయని, యువత భవిష్యత్తు నాశనమవుతుందని గ్రామ పెద్దలు ఆవేదన వ్యక్తం చేశారు. మద్యపాన నిషేధం కోసం గ్రామంలో మద్యపానం విక్రయిస్తే 50,000 జరిమానా విధిస్తామని గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. మద్యం సేవించడం వల్ల ఆరోగ్యం, ఆర్థికంగా, కుటుంబంలో కలిగే నష్టాల గురించి గ్రామస్తులకు వివరించారు. యువత మద్యానికి దూరంగా ఉండి, చదువు, ఉద్యోగం, వ్యవసాయంపై దృష్టి పెట్టాలని సూచించారు. మద్యం అమ్మకాలు, సేవనం జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. గ్రామాన్ని మద్యం రహిత గ్రామంగా మార్చేందుకు అందరూ కలిసి కృషి చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అట్కారి చంద్రయ్య, కో ఆప్షన్ నెంబర్ అబ్దుల్ వహీద్, మాజీ సర్పంచ్ వెంకటేశం, గ్రామస్తులు ముఖిద్, నారాయణ, సతీష్,కుచలకంటి శంకర్,దేవదాస్,అట్కారి బబ్లు రాములు,ప్రవీణ్ కోడిపాక సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీటీవీ ఫుటేజీలతో 48 గంటల్లో 2.5 తులాల మంగళసూత్రం గుర్తించిన టూ టౌన్ పోలీసులు



**కరీంనగర్ టౌన్, జూలై 26 ( జనం సాక్షి)**కరీంనగర్ టూ టౌన్ పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను విశ్లేషించి కేవలం 48 గంటల్లో పోగొట్టుకున్న 2.5 తులాల బంగారు మంగళసూత్రాన్ని గుర్తించి బాధితురాలికి అప్పగించారు. కరీంనగర్‌లో సీడీపీఓగా విధులు నిర్వహిస్తున్న సిగిరి శ్రీలత ఇటీవల మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్‌కు షాపింగ్ కోసం వచ్చిన సందర్భంగా అనుకోకుండా తన 2.5 తులాల బంగారు మంగళసూత్రాన్ని రోడ్డుపై పోగొట్టుకున్నారు. ఈ విషయంపై సమాచారం అందుకున్న టూ టౌన్ పోలీసులు వెంటనే స్పందించి దర్యాప్తు ప్రారంభించారు. ఘటన జరిగిన ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు నిరంతర శ్రమతో 48 గంటల్లోనే మంగళసూత్రాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం దానిని బాధితురాలు సిగిరి శ్రీలతకు అప్పగించారు. తనకు అత్యంత విలువైన బంగారు మంగళసూత్రాన్ని స్వల్ప వ్యవధిలోనే గుర్తించి అందించిన టూ టౌన్ పోలీసుల పనితీరును శ్రీలత అభినందిస్తూ పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో విశేష కృషి చేసిన క్రైమ్ టీం కానిస్టేబుళ్లు సాయికిరణ్, అజయ్ కుమార్లను టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ సృజన్ రెడ్డి అభినందించి, వారి అప్రమత్తత, అంకితభావం, వృత్తి నైపుణ్యాన్ని ప్రశంసించారు.

## పాకనాటి రెడ్డి రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లీ బోనాలు



**చిగురుమామిడి జులై 26(జనంసాక్షి)** :వరుణదేవుడు కరుణించేలా చూడు తల్లో అంటూ చిగురుమామిడి మండల కేంద్రంలో పాకనాటి రెడ్డి రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున పోచమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గడప నుండి మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తుకొని డప్పు చప్పుల్లు,శివసత్తుల పూనకాలు,యువత కేరింతల నడుమ ఊరేగింపుగా గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. పోచమ్మ తల్లి ఆలయం ముందు పట్నం వేసి అమ్మవారి చరిత్రను వివరించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని,వర్షాలు సమృద్ధి కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. వర్షాలు సకాలంలో కురవకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని,వరుణదేవుడు కరుణించి వర్షం పడేలా చూడు తల్లో అంటూ పోచమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ బాగుంటే వచ్చే సంవత్సరం మరింత వైభవంగా నిర్వహిస్తామని రెడ్డి సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు పన్యాల నాగిరెడ్డి,ప్రధాన కార్యదర్శి కొలుగూరి వెంకట రమణారెడ్డి, ఉపాధ్యక్షులు మడమడకల శ్రీనివాస్ రెడ్డి,కోశాధికారి కొమ్మూరి రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు పన్యాల శ్రీధర్ రెడ్డి,పన్యాల రామ్ రెడ్డి,పన్యాల సాహిత్ రెడ్డి,పన్యాల రాంరెడ్డి,మడమడకల కార్తీక్ రెడ్డి,మడమడకల సాగర్ రెడ్డి,చల్లారపు ప్రజున్ రెడ్డి,పన్యాల నాగేందర్ రెడ్డి,పన్యాల సమ్మారెడ్డి,పన్యాల దశమంత శ్రీనివాస్ రెడ్డి,దోమ తిరుపతిరెడ్డి,దోమ శ్రీనివాస్ రెడ్డి,పన్యాల వెంకటరెడ్డి,దోమ మారుతి రెడ్డి దూల్మిట్ట జైపాల్ రెడ్డి,పన్యాల జగన్ రెడ్డి,పన్యాల గోపాల్ రెడ్డి,బైరి ప్రభాకర్ రెడ్డి,భూపతి నాగిరెడ్డి,దోమ వాసుదేవ రెడ్డి,పన్యాల వీరారెడ్డి,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధర్మపురి బీజేపీ ఆధ్వర్యంలో 8వ వార్డు డ్రైనేజీ, రోడ్ల పనులను పరిశీలించారు



**ధర్మపురి జగిత్యాల జిల్లా జూలై 26(జనంసాక్షి) :** ఈరోజు భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు గాజుభాస్కర్ 8వ వార్డులో జరుగుతున్నటువంటి డ్రైనేజీ మరియు రోడ్ల పనులను పరిశీలించడం జరిగింది. పట్టణంలో ఇటీవల నిర్మించిన డ్రైనేజీ మరియు రోడ్లు పూర్తిగా నాణ్యత లేకుండా నిర్మిస్తున్నారని తెలుసుకొని ఎనిమిదో వార్డులో పరిశీలించగా అక్కడ డ్రైనేజీలో ఇప్పటికే పలుమార్లు నాణ్యత లేక కూలిపోయాయని అక్కడి స్థానికులు తెలపడమే కాకుండా స్వయంగా చూసినప్పుడు కూడా పరిస్థితి అలాగే ఉంది, అభివృద్ధి పేరు మీద నాసిరకం పనులు చేస్తూ అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ధర్మపురి పట్టణ ప్రజాధనాన్ని వృధా చేస్తూ పట్టణ ప్రజలని తప్పుదోవ పట్టిస్తున్నారు,ఇదా మీ అభివృద్ధి. నాణ్యతలేని రోడ్డులు . పారిశుధ్య కార్మికుల పార కూడా పట్టలేని ఇరుకైన డ్రైనేజీలు. ఇప్పటికే పలుమార్లు నాణ్యత లేక కూలిపోయినటువంటి డ్రైనేజీలు . కనిపిస్తున్న కాంట్రాక్టర్ల పనితనం. నిదర్శనంగా మారిన కాంగ్రెస్ నాయకుల అభివృద్ధి, ఇప్పటికైనా ధర్మపురిలో జరిగే అభివృద్ధి పనులు నాణ్యతతో కూడిన విధంగా నిర్మించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది, లేనియెడల భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.

## మన్ కీ బాత్ ప్రత్యక్ష ప్రసారం



ముస్తాబాద్ జులై 26 (జనం సాక్షి) ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారి 136 వ మన్ కీ బాత్ ప్రత్యక్ష ప్రసారం మండల పార్టీ కార్యాలయంలో. అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వీక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి, మెంగని మహేందర్, కోలా కృష్ణా, వరి వెంకటేష్, చికోటీ మహేష్, అజయ్ సునీల్ రాజు, వినయ్, అజయ్ హర్ష, కల్యాణ్, రితీష్ తదితరులు పాల్గొన్నారు

## భక్తుల నుంచి నగదు వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవు

**- నాయి బ్రాహ్మణులకు ఆలయ ఈవో హెచ్చరిక**

**వేములవాడ, జూలై 26 (జనంసాక్షి):**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కళ్యాణకట్టల్లో భక్తుల నుంచి నగదు వసూళ్లకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కావడంపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈవో రమాదేవి స్పందించారు. గత రెండు మూడు రోజులుగా కళ్యాణకట్టల్లో విధులు నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణులు భక్తుల వద్ద నుంచి నగదు అడుగుతున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు ప్రచారంలోకి రావడం వల్ల దేవస్థానం ప్రతిష్ఠకు భంగం కలుగుతోందని పేర్కొన్నారు. భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయకుండా నేరుగా దేవస్థానం కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే తగిన విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కళ్యాణకట్టల్లో విధులు నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణులను ఈవో తన కార్యాలయానికి పిలిపించి భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నగదు డిమాండ్ చేయరాదని అన్నారు. ఇటువంటి ఘటనలు మరోసారి పునరావృతమైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ ఈవోలు జయకుమారి, శ్రీ నాగుల మహేష్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, రాజేందర్, ఆలయ ఉద్యోగులు , నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## ఘనంగా మహా దిష్టికుంభ పూజలు

**వేములవాడ, జూలై 26 (జనంసాక్షి):**

వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి అమ్మవారికి ఆదివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహా దిష్టి కుంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, సీనియర్ నాయకులు శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, పట్టణ మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, నాయకులు కొండ నర్సయ్య, అంజద్ పాషా, జంగిటి సంజీవ్, పోతు అనిల్ కుమార్, మంత సందీప్, పబ్బ మహేష్, గజ్జల రమేష్, ప్రేమ్ చారి, రాకేష్, సాయి పటేల్, మణికంత, గుడిసె దేవరాజు, బొల్లం దేవరాజు, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు సిద్ధంశెట్టి వేణు, ఆర్యవైశ్య నాయకులు మాడిశెట్టి కృపాల్, చేపూరి రవీందర్, పైడి శ్రీనివాస్, చీకోటి శ్రీహరి, నాగరాజు, కొమ్ము నటరాజ్, కటకం శ్రీనివాస్, తాటి కొండ రాంబాబు, డాక్టర్ వెంకటేశం, కొంత అనిల్, కరీంనగర్ ఆర్యవైశ్య పట్టణం సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ కార్మిక విభాగం కామారెడ్డి జిల్లా కన్వీనర్‌గా నాయని మహిపాల్ యాదవ్ నియామకం

**సదాశివనగర్ జూలై26 (జనంసాక్షి):**



భారతీయ జనతా పార్టీ కార్మిక విభాగం కామారెడ్డి జిల్లా కన్వీనర్‌గా శ్రీ నాయని మహిపాల్ యాదవ్ ని నియమించినట్లు కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అందె శ్రీనివాస్ తెలిపారు. పార్టీ పట్ల నిబద్ధత, సేవా దృక్పథం, కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న ఆయన సేవలను గుర్తించి ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తనను జిల్లా కన్వీనర్‌గా నియమించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి నాయని మహిపాల్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటూ కార్మికుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని అన్నారు. అలాగే తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీ నీలం చిన్న రాజులు, కామారెడ్డి ఎమ్మెల్యే శ్రీ కాటిపల్లి వెంకటరమణ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ మర్రి రాంరెడ్డి, శ్రీ పైడి ఎల్లారెడ్డి, శ్రీ బాణాల లక్ష్మారెడ్డి, జిల్లా, రాష్ట్ర నాయకులు మరియు పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## మండల బి ఎల్ ఎ,2ల సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం

**బీజేపీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్ ఐ ఆర్ రాష్ట్ర కన్వీనర్ అంటోని రెడ్డి**

**సుల్తానాబాద్,జూలై 26 (జనంసాక్షి) :**





మండల కేంద్రంలోని ఎస్సార్ గార్డెన్స్ లో బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన బీజేపీ బి ఎల్ ఎ-2ల సమావేశంలో బీజేపీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎస్ ఐ ఆర్ రాష్ట్ర కన్వీనర్ అంటోని రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎస్ ఐ ఆర్ అసెంబ్లీ కోఆర్డినేటర్ గొట్టిముక్కుల సురేష్ రెడ్డి లు పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బి ఎల్ ఎ,2ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి బూత్‌లో ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరును నమోదు చేయించడం, తప్పులను సరిచేయించడం, ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడం వంటి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు క్రమశిక్షణతో పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ,బి ఎల్ ఎ,1 బెజ్జంకి దిలీప్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, కాసగోని నిర్మల,కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్,కోట నాగేశ్వర్,కొల్లూరి సంతోష్ కుమార్,బీజేపీ మండల పదాధికారులు,వివిధ మోర్చల బి ఎల్ ఎ,2లు,బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## బడా భీంగల్ గ్రామ అభివృద్ధి కమిటీ అత్యవసర పత్రికా సమావేశం

**నిబంధనలకు లోబడే ఇసుకను రవాణా చేస్తున్నాము**

**బడా భీంగల్ గ్రామ అభివృద్ధి కమిటీ స్పష్టికరణ**

**భీంగల్ రూరల్,జూలై 26 (జనంసాక్షి)**

భీంగల్ పట్టణంలోని కప్పల వాగు వద్ద బడా భీంగల్ గ్రామ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు,గ్రామానికి చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు అత్యవసర విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,కప్పల వాగు ఇసుక రవాణా పై నియోజకవర్గ, జిల్లా స్థాయి నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం చేస్తున్న అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. గ్రామంలో ఇసుక రవాణా అంతా వీడీసీ ఆధ్వర్యంలో,ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఆన్‌లైన్ ద్వారా చట్టబద్ధంగా డీడీ లు చెల్లించి,అధికారిక అనుమతులతోనే పారదర్శకంగా జరుగుతోందని స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి అక్రమాలకు తావులేదని, ఈ ప్రక్రియకు ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదని వెల్లడించారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై కనీస అవగాహన లేని కొంతమంది నాయకులు తమ ఉనికి కోసం ప్రెస్ మీట్లు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్,మాజీ సర్పంచి ఎర్రోళ్ల సంజీవ్,వివిధ పార్టీల నాయకులు మోర్తాడ్ లింబాద్రి,రాగుల మోహన్,శ్రీధర్ గౌడ్,వెల్దుర్తి కిషన్, గట్టు సతీష్, చింతకింది భూమేశ్వర్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తబితా ఆశ్రమంలో అంగరంగ వైభవంగా గోరింటాకు వేడుకలు..

**అంతర్గాం, జనంసాక్షి:**

పెద్దపల్లి జిల్లా రామగుండం తబితా ఆశ్రమంలో అదివారం తబితా ఆశ్రమంలో ఆడపిల్లలందరికి మహిళామణుల ఆధ్వర్యంలో ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు వేడుకలు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వహణలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక మహిళలు, శ్రీసీతారామ సేవ సమితి ఆధ్వర్యంలో గోలివాడ చంద్రకళ ముఖ్యతిధులుగా హాజరై మాట్లాడారు. ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు సంబరాలు ఆశ్రమ పిల్లలతో కలిసి చాలా ఆనందంగా జరుపుకోవడం ఆనందకరమన్నారు. గోరింటాకు పెట్టుకోవడం వల్ల చర్మ వ్యాధులను అరికట్టవచ్చన్నారు. శరీరంలో వేడిని తగ్గిస్తుందని,అందాన్ని పెంపొందిస్తుందని, తలకు పెట్టుకుంటే చుండ్రు నివారణ కూడా ఉపయోగపడుతుందని అన్నారు. కృత్రిమంగా దుకాణాల్లో దొరికే కోన్లను వాడకుండా ప్రకృతి అందించిన సహజసిద్ధమైన గోరింటాకు వాడడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని, గోరింటాకు అమ్మవారి స్వరూపమని, మన సంస్కృతి, సంప్రదాయంలో గోరింటాకు ఆషాడ మాసంలో పెట్టుకోవడం ఆనవాయితీగా తరతరాల నుండి వస్తుందన్నారు. అనంతరం పిల్లలందరికి రుచికరమైన భోజనాలు వడ్డించామని తెలిపారు. కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్, తబితా నిర్వాహకులు విమల, వీరెందర్,లెనిన్,శ్రీనివాస్, మహిళా సోదరిమణులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ గుడికి రూ.2లక్షల విరాళం

**- అందజేసిన 'రెనీ' ఆస్పత్రి చైర్మెన్ డా.బంగారు స్వామి**

**- విరాళాన్ని సాధించడంలో విశేశ కృషి చేసిన సర్పంచ్ మహమ్మద్ మొహీజ్**

**రామడుగు(జనంసాక్షి):**

మన రామడుగు గ్రామంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి రామడుగు సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ & మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి ముదిరాజ్ అభ్యర్థన మేరకు సామాజిక సేవా వేత్త,ప్రజా సేవకుడు రెనీ ఆస్పత్రి యజమాని డా.బంగారు స్వామి ఆయన తల్లి బంగారు లక్ష్మి జ్ఞాపకార్థం పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి రూ. 2లక్షల నగదును విరాళంగా అందజేశారు. అలాగే భవిష్యత్తులో కూడా గుడి నిర్మాణానికి తన వంతుగా సహాయం అందిస్తానని హామీఇచ్చారు. ఈ విరాళాన్ని గ్రామ సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ ముదిరాజ్ కులపెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహమ్మద్ మొహీజ్ మాట్లాడుతూ దేశంలో అన్ని కులాలు ఒక్కటేనని, ప్రజలందరూ కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలని అప్పుడే దేశం సౌభ్రాతృత్వంతో విలసిల్లుతుందని.. అప్పుడే ఎలాంటి గొడవలు లేకుండా దేశం అభివృద్ధి పథంవైపు దూసుకెళ్తుందన్నారు. అడిగిన వెంటనే ఆలయానికి విరాళం అందించిన రెనీ ఆస్పత్రి చైర్మన్ డా.బంగారు స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా భవిష్యత్తు గుడికి ఎలాంటి సహాయమైనా చేస్తాననడం హర్షణీయమన్నారు. అనంతరం ముదిరాజ్ కులస్తులు ,పెద్ద మనుషులు విరాళం అందజేసిన రెనీ హాస్పిటల్ గ్రూప్స్ చైర్మన్ డా.బంగారు స్వామికి, విరాళం కోసం



సహకరించిన సర్పంచ్ మహమ్మద్ మోహీజ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి ముదిరాజ్‌లకు వారి కుటుంబ సభ్యులకు పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముదిరాజ్ వార్డు సభ్యులు,ముదిరాజ్ సంఘం పెద్ద మనుషులు,ముదిరాజ్ సొసైటీ సభ్యులు,ముదిరాజ్ యువకులు,కులస్తులు పాల్గొన్నారు.



**వీణవంక లోనూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**వీణవంక జులై 26 (జనంసాక్షి)**

వీణవంక మండల కేంద్రంలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజున వీణవంక మండల సీనియర్ పాత్రికేయుడు దాసరపు రాధాకృష్ణ కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆ చిన్నారిని ఆశీర్వదించిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.వారి వెంట మండల నాయకులు ముసిపట్ల తిరుపతిరెడ్డి, మాడ సాదవ రెడ్డి,పింగిలి రమేష్,తక్కలపల్లి రాజేశ్వరరావు, స్థానిక సర్పంచ్ దాసరపు సరోజన రాజేంద్ర ప్రసాద్, మాజీ సర్పంచ్ నీల కుమారస్వామి, నాయకులు పోడేటి రామస్వామి, ఎండి యాసిన్ తోపాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మ ఆషాఢ బోనాల ఉత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై26 (జనం సాక్షి)**

జిల్లా కేంద్రంలోని జి.ఆర్. కాలనీలో మైసమ్మ ఆషాఢ బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.డప్పు వాయిద్యాల మోతలు, పోతరాజుల విన్యాసాలు, చిన్నారుల కేరింతలు, యువతీ యువకుల ఉత్సాహపూరిత నృత్యాల మధ్య బోనాల ఉత్సవం కంటికి పండుగలా సాగింది. ఉత్సవంలో భాగంగా చైర్‌పర్సన్ కాలనీవాసులతో కలిసి వేడుకల్లో సంతోషంగా పాలుపంచుకున్నారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అమ్మవారి దయాకటాక్షాలతో పట్టణ ప్రజ లందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాం క్షించారు. సకాలంలో వర్షాలు కురిసి పచ్చని పొలాలతో రైతన్నలు ఆనందంగా ఉండాలని, మన పట్టణం సస్యశ్యామలంగా, సుభిక్షంగా విలసిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు గంగరాజు, స్వామి, సురేష్, నాగరాజు, అక్షయ్, అఖిల్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక తెలుగు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ డాక్టరేట్ పట్టా పొందిన విద్యార్థి నాయకులు ఆవాల హరిబాబు

**వీణవంక జులై 26 (జనంసాక్షి)**



వీణవంక మండలంలోని కొండపాక గ్రామానికి చెందిన అవలహరిబాబు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో ఉత్తర తెలంగాణ పాటలు సామాజిక చైతన్యం అనే అంశంపై నిర్వహించిన పరిశోధనకు గాను పిహెచ్‌డీ పట్టా పొందారు.ఈ పరిశోధనను తెలుగు విభాగ ప్రొఫెసర్ చింతకింది కాశీం పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తి చేశారు.ఉత్తర తెలంగాణ ప్రాంత ఉద్యమాలు, సామాజిక పోరాటాలు,సాంస్కృతిక వారసత్వం,ప్రజా ఉద్యమాల్లో పాటల పాత్రను శాస్త్రీయ దృక్పథంతో విశ్లేషిస్తూ ఈ పరిశోధన కొనసాగింది.ఉత్తర తెలంగాణ నేలపై ప్రతి ఉద్యమం వెనుక ఒక పాట, ప్రతి పాట వెనుక ఒక చరిత్ర,ప్రతి చరిత్ర వెనుక ప్రజల ఆకాంక్ష ఉందనే భావనతో ఈ పరిశోధన చేపట్టినట్లు డాక్టర్ ఆవాల హరిబాబు తెలిపారు.ప్రజా ఉద్యమాల్లో రూపుదిద్దుకున్న ఉత్తర తెలంగాణ పాటలు అన్యాయాన్ని ప్రశ్నించడం,దోపిడీని ప్రతిఘటించడం,సామాజిక చైతన్యాన్ని పెంపొందించడం, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రజలను చైతన్యపరచడంలో పోషించిన పాత్రను ఈ పరిశోధనలో సమగ్రంగా విశ్లేషించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా తన పరిశోధన పర్యవేక్షకులు ప్రొఫెసర్ కాశీం, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు విభాగ అధ్యాపకులు, పరిశోధనకు సహకరించిన ఉత్తర తెలంగాణ పాటల కవులు, కళాకారులు,మిత్రులు,కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులందరికీ డాక్టర్ ఆవాల హరిబాబు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## కామారెడ్డి సుభిక్షం కోసం లక్ష్మీ నరసింహా స్వామిని వేడుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమా రాణి శ్రీనివాస్

**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి జూలై 26 (జనం సాక్షి)**

కామారెడ్డి పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, పట్టణం అన్ని విధాలా అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమా రాణి శ్రీనివాస్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని ప్రార్థించారు.ఆదివారం కుటుంబ సమేతంగా చుక్కాపూర్‌లోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని దర్శించిన ఆమె, స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కామారెడ్డి ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు మున్సిపల్ చైర్‌పర్సన్‌కు స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాల్లో భక్తులు మున్సిపల్ చైర్‌పర్సన్‌కు స్వాగతం పలికి, కామారెడ్డి అభివృద్ధి కోసం ఆమె చేస్తున్న సేవలను అభినందించారు.

# రక్తదాన శిబిరంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 26 (జనం సాక్షి)**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ, వీర జవానులకు నివాళి,కార్గిల్ యుద్ధంలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని, ఇది వారికి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ప్రాణదాన విశిష్టత మనం చేసే ఒక రోజు రక్తదానం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని, ఒకరి జీవాన్ని నిలబెట్టడం కంటే గొప్ప కార్యం మరొకటి లేదని అన్నారు. సేవాభావాన్ని పెంపొందించుకుని ప్రతీ ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు




ప్రజాప్రతినిధులు, ఎక్స్ సర్వీస్‌మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఒ రెడ్ క్రాస్ , పాపిరెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, కరస్పాండెంట్ నర్సింగ్ రావు, జాయింట్ సెక్రటరీ సాయన్న, వైస్ ప్రెసిడెంట్ సాయిరెడ్డి, ట్రెజరర్ నరేందర్.బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, ప్రభుత్వ ఆసుపత్రి ఆర్.ఎమ్.ఓ (ఖీఓూ) సంతోష్. శ్రీకాంత్, రాజేశ్వర్, సంజీవ్, జగన్, గంగాధర్, యూత్ రెడ్ క్రాస్, ఎన్.సి.సి (ఔఅఅ) సభ్యులు మరియు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు

**ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తోందని లక్కారం సర్పంచ్ ఆరోపణలు**

**ముత్తారం జులై 26 (జనంసాక్షి)**



ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుడు లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని మాజీ ఎంపీపీ లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి ఆదివారం ఆరోపించారు. అత్యవసర సమయంలో వైద్య సేవలు అందక రోగులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆయన తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఆసుపత్రికి శాశ్వత వైద్యుడిని నియమించాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్య సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన విమర్శించారు.స్థానిక ప్రజలు కూడా ఆసుపత్రిలో వైద్యుడు లేక ఇబ్బందులు పడుతున్నారాని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# టెక్రియాల్ చౌరస్తాలో పోలీసుల విస్తృత వాహన తనిఖీలు

**డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్‌పై కఠిన హెచ్చరికలు ?**

**రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన పోలీసులు**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 26 (జనం సాక్షి)**



కామారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దేవునిపల్లి ఎస్సై ఆధ్వర్యంలో ఆదివారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టెక్రియాల్ చౌరస్తా వద్ద విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు.తనిఖీల సందర్భంగా వాహనదారులను ఆపి ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే ?10,000 జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని స్పష్టం చేశారు.అదేవిధంగా మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ (ఖఆఅ) ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించ వచ్చని పోలీసులు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుళ్లు వేణుగోపాల్, రమేష్, రవి, జైపాల్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద వాల్గొట్‌లో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు.. మహిళలతో భక్తిశ్రద్ధల ఊరేగింపు

**సిరికొండ, జూలై 26 (జనం సాక్షి):**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని సిరికొండ మండలం పెద్ద వాల్గొట్ గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు తలకట్ల సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని శివాలయం నుంచి ప్రారంభమైన భక్తిశ్రద్ధల ఊరేగింపు హనుమాన్ మందిరం, పెద్దమ్మ గుడి మీదుగా గ్రామ దేవతల ఆలయాల వరకు కొనసాగింది. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి ఒక మహిళ చొప్పున నీటి బిందెలతో ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లిస్తూ గ్రామ దేవతలకు నీళ్లు పోశారు.

అనంతరం గ్రామ శ్రేయస్సు, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, వీడీసీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధల మధ్య కార్యక్రమం ఘనంగా జరిగింది.